కలెక్టరు వారి కార్యాలయము

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

నోటిఫికేషన్

ఆర్సీ.సంఖ్య:A1/87/2020 తేది:03-07-2021

ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్ర ప్రభుత్వము సాంఘిక సంక్షేమ (సి.వి.ఆర్.ఓ.ఆర్.) శాఖ ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి.నెం.181, తేది.02.07.2021 అనుసరించి 2020-21 సంవత్సరానికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందలి షెడ్యూల్ కులములు మరియు షెడ్యూల్ తెగలు కొరకు గ్రూప్-4 సర్వీసులో కేటాయించబడి భర్తీ కాకుండా ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ఆడిటర్, టైపిస్ట్, టెక్నికల్ విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్, ఫిషర్ మన్, ల్యాబ్ అటెండర్, నాల్గవ తరగతి సర్వీసు నందు ఆఫీసు సబార్డినేటు, కాపలాదారు, వంట మనిషి, స్వీపర్, గార్డెనర్, మెస్సంజర్, వాటర్‌మన్-కం-వాచ్‌మన్ మొదలయిన ఉద్యోగముల నిల్వ ఖాళీల భర్తీ కొరకు విడివిడిగా ధరఖాస్తులు కోరబడుచున్నవి.

ధరఖాస్తులు స్వీకరించుటకు ప్రారంభ తేది.07.07.2021 ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది.21.07.2021

జిల్లా లోని ఖాళీల వివరములు:-

వ.సంఖ్య	కేడర్	ఇప్పటి వరకు అందిన బ్యాక్ లాగ్ ఖాళీల వివరములు				మొత్తము ఖాళీలు	విద్యార్హతలు
		యస్.సి.,		యస్.టి.,			
		జనరల్	మహిళ	జనరల్	మహిళ		
గ్రూప్-4 సర్వీసు							
1.	జూనియర్ అసిస్టెంట్	2	1	0	1	4	భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము ఉండవలెను.
2.	జూనియర్ ఆడిటర్	0	0	0	1	1	భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము ఉండవలెను.
3.	టైపిస్ట్	3	3	0	3	9	భారతదేశ ప్రభుత్వముచే గుర్తించబడిన ఏదైనా విశ్వ విద్యాలయమునుండి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండవలెను మరియు ఇంగ్లీషు మరియు తెలుగు నందు టైపు హయ్యరు పాసు అయివుండాలి మరియు కంప్యూటర్ ఆటోమేషన్ నందు పరిజ్ఞానము ఉండవలెను.
		5	4	0	5	14	
టెక్నికల్ పోస్ట్స్							
1.	టెక్నికల్ అసిస్టెంట్	0	1	0	0	1	10వ తరగతి ఉత్తీర్ణులై, ఐ.టి.ఐ. / డ్రాఫ్ట్ మన్ (మెకానికల్ / సివిల్) ఉత్తీర్ణులై ఉండవలెను

2.	ఫిషర్ మన్	1	1	0	0	2	7వ తరగతి ఉత్తీర్ణులై Inland Fisheries Training Center, Badhampudi / Kurnool నందు ధ్రువపత్రము పొంది ఉండవలెను
3	ల్యాబ్ అటెండర్	0	1	0	0	1	10వ తరగతి ఉత్తీర్ణులై, ఐ.టి.ఐ. ఉత్తీర్ణులై ఉండవలెను
		1	3	0	0	4	
నాల్గవ తరగతి సర్వీసు (Class-IV)							
1	ఆఫీసు సబార్డినేటు	4	6	4	4	18	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను
2	కాపలాదారు	5	5	1	2	13	5వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను
3	వంట మనిషి	1	1	1	0	3	చదవడము మరియు వ్రాయడము, వంట చేయడములో అనుబవము మరియు నైపుణ్యము (APLGS Rules 1992)
4	స్వీపర్	0	1	0	1	2	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
5	గర్డేనర్	0	1	0	0	1	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
6	మెస్సంజర్	1	0	2	0	3	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
7	వాటర్ మన్-కం-వాచ్ మన్	0	0	1	0	1	7వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను.
		11	14	9	7	41	
	మొత్తము ఖాళీలు	17	21	9	12	59	

<u>అభ్యర్థులు గమనించ వలసిన ముఖ్యమైన సూచనలు:-</u>

1.	ధరఖాస్తు చేసే అభ్యర్థి కనీస వయస్సు తేది:-<u>30.06.2021</u> నాటికి 18 సంవత్సరములు నిండి ఉండవలెను, అలాగే గరిష్ట వయసు 47 (42+5) సంవత్సరములు దాటి ఉండరాదు.
2.	కుల ధృవీకరణ పత్రమును సంబంధిత జారి చేయు అధికారి నుండి పొంది ఉండవలెను.
3.	వెబ్ సైట్ https://gramawardsachivalayam.ap.gov.in నందు గల సంబంధిత ధరఖాస్తు లోని అన్ని కాలమ్స్ అస్ లైస్ లో పూరించి సంబంధిత ధృవీకరణ పత్రాలు జత పరచి ఆ యొక్క దరఖాస్తు ప్రతిని, ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ వారి కార్యాలయానికి అభ్యర్థి నిర్ణీత సమయములో ధరఖాస్తుతో పాటు 1. <u>కుల ధ్రువీకరణ పత్రము 2. విధ్యార్హత ధ్రువీకరణ పత్రములు 3. ఎంప్లాయమెంట్ కార్డు 4. 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్ 5. స్థిర నివాస ధ్రువీకరణ పత్రములు 6. పాస్ పోర్ట్ సైజు ఫోటో మరియు 2 ఎన్వలప్ కవర్లు మొదలగు వాటి ప్రతులను గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి</u> పూర్తి చేసిన ధరఖాస్తును <u>తేది:21-07-2021 సాయంత్రం 05.00</u> గంటల లోగా స్వయంగా, ప్రతినిధి , మరియు పోస్టల్ ద్వారా కాని వచ్చి ధరఖాస్తును సమర్పించగలరు. పోస్టల్ వారి జాప్యముకు ఈ కార్యాలయము బాధ్యత వహించదు.
4.	రిజర్వు చేయబడిన టైపిస్ట్ పోస్టులు మరియు ఇతర పోస్టులు ప్రకటించ బడి, గత నియామక ప్రక్రియ లో అర్హులైన అభ్యర్థులు లేని సందర్భములో ప్రస్తుత నోటిఫికేషన్లో అదే విభాగం వారికి పోస్టులు ప్రకటించ బడును, ఈ నియామక ప్రక్రియ లో అర్హులైన అభ్యర్థులు లేనిచో సదరు ఖాళీలను తదుపరి విభాగముల వారికి పూర్తిగా కాని పాక్షికముగా బదిలీ చేయ బడును.
5.	మహిళలకు ప్రకటించ బడిన పోస్టులు అర్హులైన అభ్యర్థులు లేని చో అదే విభాగంలో గల పురుష అభ్యర్థులకు

	ప్రాధాన్యత కల్పించ బడును.
6.	ఒక అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచినచో ప్రతి పోస్టునకు విడి విడి గా ధరఖాస్తు చేయవలెను.
7.	ఏ పోస్ట్ నకైనా ఎంపికైన అభ్యర్థి అట్టి ఉద్యోగమునకు సంబంధించిన విధులు తానే ఖచ్చితముగా నిర్వర్తించవలసి ఉంటుంది. ఎంపిక ప్రక్రియ రోజే అభ్యర్థి అట్టి ధృవీకరణ పత్రము కమిటీ వారికి అందచేయాలి.
8.	ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్థి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్థిని పరిగణలోకి తీసుకోబడుతుంది.
9.	అర్హత లేని మరియు అసంపూర్తి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరములు చేయబడవు.
10.	<u>గ్రూప్-4 రిక్రూట్మెంట్ విధానం:-</u> 1) జి.ఒ.,యం.యస్.నెం.218, తేది:31.12.2015 ప్రకారం యస్.సి/యస్.టి బ్యాక్ లాగ్ ఉద్యోగముల భర్తీ ప్రక్రియలో వ్రాత పరీక్షలు మరియు ఇంటర్వ్యూలు రద్దు చేయబడినవి.2) యస్.సి/యస్.టి బ్యాక్ లాగ్ నియామక కార్యక్రమములో ప్రస్తుత ఎంపిక అర్హత' నిర్దేశించబడిన విద్యాపరీక్షలలో పొందిన మార్కుల క్రింద మెరిట్ ప్రాతిపదికపై ఎంపిక ఉంటుంది. 3) జి.ఓ.యం.యస్.నెం.133, 135 తేది:12.05.2014 ప్రకారం డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారంఎంపిక చేయబడి మరియు సర్వీసు కమీషన్/డి.యస్.సి.చే నిర్వహించబడు ఆఫీసు ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగముపై పరీక్ష నిర్వహించబడును, ఆయా పరీక్షలలో ఉతీర్ణులైన వారిని మెరిట్ ప్రకారం జూనియర్ ఆడిటర్, జూనియర్ అసిస్టెంట్ మరియు టైపిస్ట్ పోస్టులలో నియామకములు జరుగుతాయి.
11.	<u>టెక్నికల్ పోస్టులు ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:-</u> అకాడమిక్ విద్యార్హత లోని మార్కులు మరియు టెక్నికల్ విద్యార్హత లోని సాధించిన మార్కులును పరిగణనలోకి తీసికొని మాత్రమే నియామకాలు జరుగుతాయి.
12.	క్లాస్-IV ఉద్యోగాల నియామక ప్రక్రియ విధానం:- ఆయా పోస్టులకు అర్హతగా పేర్కొన్న అకాడమిక్ విద్యార్హత లో సాధించిన మార్కులును పరిగణనలోకి తీసికొని మాత్రమే నియామకాలు జరుగుతాయి. వంట మనిషి పోస్టునకు డెమో / నైపుణ్య పరిక్ష ఆధారముగా నియమాకాలు జరుగుతాయి.
13.	ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు మార్పులు చేర్పులు లేదా ప్రకటనను పూర్తిగా రద్దు పరచే అధికారము జిల్లా కలెక్టర్ వారికి మాత్రమే కలదు.
14.	శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా కు చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తుకు చేసుకోనటకు అర్హులు.
15.	అభ్యర్థులు సమర్పించిన సర్టిఫికేట్ లు ఏ కారణం చేతనైన నకిలీ సర్టిఫికేట్ అని గుర్తించినచో వారి పై చట్టరీత్యా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.
16.	పూర్తి సమాచారము కొరకు అవసరమైన చో కార్యాలయపు పని వేళలో 10.A.M నుండి 5.P.M. , పని దినములలో ఫోన్ నెంబర్ 9989943408 ఫోన్ చేయవచ్చు.
17.	పూర్తి ప్రకటన, నిబంధనలు క్షుణ్ణంగా చదివి, జత చేయు పత్రాలు, దరఖాస్తుకు ఫారముకి జత చేసి ధరఖాస్తు ఫారమును ప్రకటన వెలువడిన తేది నుండి నిర్ణీత గడువు లోపల, కొండాయపాలెం గేటు, ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించ వలెయును. దరఖాస్తు ఫారము, ప్రకటన పూర్తి వివరములు జత చేయు పత్రములు కొరకు వెబ్ సైట్ https://gramawardsachivalayam.ap.gov.in ను సందర్శించ గలరు.

సం/-కె.వి.ఎస్. చక్రధర్ బాబు,

జిల్లా కలెక్టర్.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

//ఆదేశానుసారం//

ఉపసంచాలకులు,

సాంఘిక సంక్షేమ శాఖ,

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.